విశాలాంధ్ర

జగన్‌పాలనలో ప్రజా సంక్షేమం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి నాయకులు నాగూర్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని పి.నాగులవరం సచివాలయ పరిధిలో వై నీడ్ జగన్ నిర్వహించారు. ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ అని జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం తపిస్తుంటారని ప్రజలే మన దేవుళ్ళని వారికి సేవ చేయటం పూర్వజన్మ సుకృతమని ఆయన హితోపదేశం వైఎస్ఆర్ పార్టీ శ్రేణులకు చేస్తున్నారని అన్నారు. సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ ,యేలిక నారాయణ వెంకట్రామయ్య, ఆది రెడ్డి, యువత అధ్యక్షులు తాతపూడి నాని, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ఆసుపత్రిలో రోగులకు నాణ్యత లేని భోజనం

నిర్వాహకులపై మండిపడ్డ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలను మంగళవారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఇన్ పేషెంట్ రోగులకు మెనూ ప్రకారం అందుతున్న భోజనాన్ని పరిశీలించారు. రోగులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, నాణ్యత లేదని రోగులు మున్సిపల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే భోజనాన్ని రుచిచూసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ భోజనం నాణ్యత లేదని నిర్వాహకులపై మండిపడ్డారు. మెనూ ప్రకారం భోజనం చేయకపోయినా, నాణ్యత లేని భోజనం పెట్టిన ప్రభుత్వ ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకెళ్లి నిర్వాహకులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చైర్మన్‌తోపాటు ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం వైద్య అధికారులు వైద్య సిబ్బంది వైసీపీ నాయకులు దాసరి మురళీ కృష్ణ పాల్గొన్నారు.

పీఎం జీవన జ్యోతి బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-దొనకొండ: ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వి.చిన్న కాలునాయక్ తెలిపారు. ఈ బీమాలో సభ్యుడైన పెదన్నపాలెం సర్పంచ్ మిందాల మంగమ్మ భర్త నాగయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. దీంతో నామినీ అయిన భార్య మంగమ్మకు రూ.2 లక్షల నగదును చెక్కు రూపంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అతి తక్కువ నగదును చెల్లిస్తే అకాల మృతి జరిగినప్పుడు బీమా రూపంలో పెద్ద మొత్తంలో నగదు పొందవచ్చన్నారు. ఖాతాదారులు ఈ విషయాన్ని గమనించి బీమాలో సభ్యులు కావాలని కాలునాయక్ తెలిపారు. కార్యక్రమంలో క్యాషియర్ రిషేంద్ర, సిబ్బంది సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-పిసీపల్లి : ప్రధానమంత్రి ఉజ్వల జ్యోతి యోజన పథకం కింద 200 కుటుంబాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దగ్గుమాటి బలరామిరెడ్డి అధ్యక్షతన శుభం గ్యాస్ ఏజెన్సీ ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణ పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి సహృదయంతో మహిళల కళ్ళలో నీళ్లు రాకూడదనే సంకల్పంతో రేషన్ కార్డు ఆధారంగా గ్యాస్ కనెక్షన్లు లేని మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్స్ దేశవ్యాప్తంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తాడికొండ వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వద్దిపాటి వెంకటేష్ కనిగిరి నగర పంచాయతీ అధ్యక్షులు పగడాల హరికృష్ణ పామూరు మండల అధ్యక్షులు జాజం చినసుబ్బయ్య, సిఎస్పురం మండల అధ్యక్షులు ఇల్లా వెంకటసత్యం, రామకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలని మండల పార్టీ అధ్యక్షుడు సామంతల రవికుమార్ రెడ్డి తెలిపారు. సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ పంచాయితీలోని సచివాలయం వద్ద వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ రాజ్యలక్ష్మి ఎంపీటీసీ ఝాన్సీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలు చూడకుండా మతాలను పట్టించుకోకుండా అన్ని వర్గాల వారి రకి సంక్షేమం అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. తొలత సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును పార్టీ జెండాను సర్పంచ్ రాజ్యలక్ష్మి ఎంపీటీసీ ఝాన్సీ సామంతుల రవికుమార్ రెడ్డి ఆవిష్కరించారు. గ్రామ నాయకులు శేషయ్య సచివాలయ కన్వీనర్ సాయి కోటి నరసింహ ఎస్.కె భాషా, గాలి బాలాజీ. ఆదిపూడి వెంకటేశ్వర్లు, బొట్ట బాలకృష్ణ, సిహెచ్ కోటేశ్వరరావు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని

విశాలాంధ్ర-పామూరు : పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికాముగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో మండలములోని బొట్లగూడూరు గ్రామంలో మంగళవారం జరిగింది. సంక్షేమ పథకాలకు దేశంలో ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. సంక్షేమ పథకాలన్నీ రెట్టింపు ఉత్సాహంతో అమలు జరగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బొట్ల గూడూర్ గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, రవికిరణ్ శర్మ, ఈఓఆర్‌డి శ్రీనివాసులు, గట్ల భాస్కర్ రెడ్డి, పోలినేని మహేష్, గుంజి రవీంద్ర, సచివాలయం కన్వీనర్ సుశీల, మండల సచివాలయ కన్వీనర్ కన్వీనర్ షేక్ ఖాదర్ భాష, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య పాల్గొన్నారు.

ముఖాలు మార్చయినా గెలవాల్సిందే..?

- జిల్లాలో రిజర్వుడ్ నియోజకవర్గాలపై దృష్టి పెట్టిన జగన్
- ముఖాలు మారిస్తేనే గట్టెక్కగలమంటున్న కార్యకర్తలు
- ఎస్ఎన్‌పాడుకు 'మేరుగ'?
- కొండపికి 'ఆదిమూలపు'?
- వైపాలెంకు 'నందిగం'?
- జిల్లా వ్యాపితంగా జోరుగా ప్రచారం

విశాలాంధ్ర-ఒంగోలు :

రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. అదే సమయంలో ఎవరు ఎక్కడ నుండి పోటీ చేస్తే కొంతమేర గెలుపుగట్టెక్క వచ్చనే ఆలోచనల వైపు రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. ప్రతిపక్ష టిడిపి గతంలో ఉన్న ప్రాంతాలలో ఉన్న ఇన్‌చార్జ్‌లనే అభ్యర్థులుగా ప్రకటించే దిశగా కనిపిస్తున్నా, అధికార వైసీపీ మాత్రం అందుకు భిన్నంగా ఆలోచిస్తున్నట్లుగా ఉంది. అందులో భాగంగా కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా ఈ పాటికే ఉన్న ప్రజాప్రతినిధుల స్థానాలు మార్చి కొత్త అభ్యర్థులు అన్నతీరుగా ప్రచారం చేసుకునేందుకు వైసీపీ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ పాటికే ఆయా అభ్యర్థులపై వారు గెలిచిన స్థానాలలో కొంత మేర వ్యతిరేకత ఉంది. దాని నుండి తప్పించుకుని ప్రజలు ఎవ్వరూ తమను ప్రశ్నించకుండా ఉండేలా కొత్త వ్యక్తులే కదా అని మరో ఆలోచనకు తావివ్వకుండా ఉండేలా ఓట్లు దండుకునేందుకు అధికార పార్టీ పావులు కదుపుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న రిజర్వుడ్ నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు తప్పనిసరి అని అధికార వైసిపి పార్టీలో జోరుగా ప్రచారాలు సాగుతున్నాయి. మరి ముఖ్యంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అన్ని నియోజక వర్గాన్ని గెలవాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలుస్తుంది. ఇదే క్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రిజర్వుడు నియోజక వర్గాలైన ఎర్రగొండపాలెం సంతనూతలపాడు కొండపి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థులు మారుతారని ప్రచారం జోరుగా సాగుతోంది. ఎర్రగొండపాలెం నియోజవర్గం నుంచి బాపట్ల ఎంపీ నందిగం సురేష్ పోటీ చేస్తారని, మంత్రి ఆదిమూలపు సురేష్ కొండపి నుండి పోటీ చేస్తారని, సంతనూతలపాడు నియోజవర్గం నుంచి మంత్రి మేరుగు నాగార్జున పోటీ చేస్తారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారాలు సాగుతున్నాయి.

అశోక్‌కి మరోసారి మొండిచెయ్యి?

కొండపు నియోజకవర్గంలో వరకూటి అశోక్ బాబుకి మరోసారి మొండి చెయ్యి ఎదురవనుంది. 2014లో నియోజవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన వరకూటి 2019 ఎన్నికల నాటికి పరిణామాల నడుమ పోటీ చేయలేదు. 2019 ఎన్నికల్లో కొండపి నుండి డాక్టర్ మాదాసి వెంకయ్య పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో వైసిపి ఓడిపోయిన ఏకైక రిజర్వు నియోజకవర్గం కొండపి కావడం గమనార్హం. అదే క్రమంలో కొండపి నియోజకవర్గంలో పార్టీని గాడిలో పెట్టడానికి వరకూటిని వైసిపి రంగంలోకి దించింది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే కొండపి నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టిన వరకూటికి పార్టీలో మరోసారి నిరాశ తప్పేలా లేదు. కొండపి నియోజకవర్గంకి ఇప్పటికే పలు పేర్లు ప్రచారంలో ఉన్నాయి. మాజీ కలెక్టర్ జీఎస్ఎస్ ఆర్‌కె విజయ్ కుమార్, మంత్రి ఆదిమల సురేష్ తదితరులు కొండపిలో పోటీ చేస్తారనే ప్రచారాలు సాగుతున్నాయి.

కచ్చితంగా గెలిచి మరోసారి అధికారంలోకి రావాలని భావిస్తున్న జగన్మోహన్ రెడ్డి నియోజవర్గంలో పోటీ చేసే అభ్యర్థులను మార్చడానికి సిద్ధమైనట్టు ప్రచారం సాగుతోంది. ఈసారి అభ్యర్థుల విషయంలో కొన్ని మార్పులు చేయనున్నట్టు సమాచారం. మాజీమంత్రి సుచరితను ప్రత్తిపాడు నుంచి వేమూరుకు..మంత్రి నాగార్జునను వేమూరు నుంచి సంతనూతలపాడుకు మార్చనున్నట్లు తెలిసింది. సంతనూతల పాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు గుంటూరు జిల్లాలోని ఏదో ఒక ఎస్సి రిజర్వుడు స్థానం నుంచి పోటీ చేయనున్నారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ను ఈసారి ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తున్నట్లు అదికూడా ఎర్రగొండపాలెం నుంచి పోటీ చేయించే ఆలోచనలో వైసీపీ ఉన్నట్టు తెలిసింది.

సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలి

– సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-పామూరు : స్థానిక అంకాలమ్మ వీధి గడ్డమీద గణేష్ నగర్ లో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులు వెంటనే నిలిపి వేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి డిమాండ్ చేశారు. అంకాలమ్మ గుడి వీధి గడ్డమీద నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను స్థానిక ప్రజలతో అడ్డుకోవడం జరిగింది. పేద ప్రజలు నివసించే చోట సెల్ టవర్లు నిర్మించడం వల్ల అనేక వ్యాధులకు గురి కావడం జరుగుతుందన్నారు. సెల్ టవర్ నిర్మాణమునకు పంచాయతీ అనుమతులు రద్దు చేయాలని ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానంద రెడ్డికి అందజేశారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి జగనే సీఎం ఎందుకు కావాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మంగళవారం మల్కాపురం పంచాయతీలో గ్రామ సర్పంచ్ ఎస్‌కె వలి అధ్యక్షతన ప్రారంభించారు. ముఖ్య అతిథి జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి విచ్చేశారు. పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి కో ఆప్షన్ కరిముల్లా, కుమ్మిత జయరాంరెడ్డి, సర్పంచులు సుమలత, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-మార్కాపురం : ఎన్నికల సంబంధిత విధులలో పాల్గొనే సిబ్బంది ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన క్లెయిమ్స్ పరిష్కారం పై మంగళవారం మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాలులో బి.ఎల్. ఓ.లు, సూపర్వైజర్లు, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలతో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కారంలో నిబంధనలు ఏమాత్రం ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు. లోపరహితమైన ఓటర్ల జాబితాను రూపొందించడంలోనే ఎన్నికల ప్రక్రియ దాదాపు సగం పూర్తయినట్లుగా ఉంటుందన్నారు. అందుకే ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా ఓటర్ల జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. బి.ఎల్.ఓ.లలో సచివాలయ సిబ్బంది కూడా ఉన్నందున ఎన్నికలకు సంబంధించిన విధులను మన రెగ్యులర్ డ్యూటీ కాదనే అభిప్రాయంతో ఎవరూ ఉండరాదని, ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్న ఏ ఉద్యోగినైనా చట్టప్రకారం ఎన్నికల విధులలో ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు. వాలంటీర్లను ఎంత మాత్రమూ భాగస్వాములను చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన విద్యార్థులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా చూడాలని కాలేజీల యాజ మాన్యాలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జాయి ంట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ సేతు మాధవన్, నియోజకవర్గ పరిధిలోని మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి సభకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-ఒంగోలు : మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత మాగుంట సుబ్బరామిరెడ్డి 28వ వర్ధంతి డిసెంబర్ 1న జరగనుంది. ఈ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఒంగోలులోని స్థానిక పివిఆర్ గ్రౌండ్‌లో సంతాప సభతో పాటు ఉచిత మెగా వైద్య శిబిరం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. మంగళవారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి ప్రతినిధి బృందం పివిఆర్‌లో జరుగుతున్న ఏర్పాట్లను లక్ష్మి నారాయణరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాం, తాతా ప్రసాద్, కుప్పా రంగసాయి ఆత్మకూరు బ్రహ్మయ్య, పసుపులేటి శ్రీను, షైక్ అన్సర్ బాషా మరియు తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణరెడ్డి మాట్లాడుతూ సంస్మరణ సభ, అన్నదాన కార్యక్రమాలు మరియు ఉచిత మెగా వైద్య శిబిరం జరపబడును. ప్రత్యేకంగా అనుభవజ్ఞులైన డాక్టర్లుచే డాక్టర్ రిచర్డ్స్ జనరల్ మెడిసిన్, డాక్టర్ అమర్నాథ్‌రెడ్డి ఆర్థోపెడిక్, డాక్టర్ నితిన్ నల్లూరి జనరల్ సర్జన్, డాక్టర్ రమణారెడ్డి ఆప్తమాలజీ, డాక్టర్ కళ్యాణ్ ఈఎన్‌టి, డాక్టర్ ప్రశాంతి గైనకాలజిస్ట్, డాక్టర్ కళ్యాణ్ డెంటల్, డాక్టర్ నిశ్చల్ రెడ్డి న్యూరాలజిస్ట్ మరియు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల మానవహారం

విశాలాంధ్ర-ఒంగోలు : జాయింట్ ఫోరం ఆఫ్ నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్స్ మరియు అసోసియేషన్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్ యూనియన్ తరపున బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగులు చర్చి సెంటర్లోని టెలిఫోన్ ఎక్స్ఛేంజి ముందు తమ సమస్యల సాధన కోసం మానవ హారంగా ఏర్పడి ఆందోళన చేశారు. జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ ఎఫ్ టి ఈ మాజీ కార్యదర్శి మిడసల మల్లికార్జునరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం మూడవ పిఆర్సిని, 4 జి మరియు 5 జి సెక్టార్ని, ఎగ్జిక్యూటివ్ మరియు నాన్ ఎగ్జిక్యూటివ్లకు ఒకే విధమైన ప్రమోషన్ పాలసీని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత పోటీ ప్రపం చంలో బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి తగినన్ని టవర్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్ ఆ ఎఫ్ టి ఇ జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ రవూఫ్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె రామారావు, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు పాదర్తి వెంకటేశ్వర్లు, డి.జగ్గారావు, సిహెచ్ పద్మావతి, కె.అనిల్, టి రమణమ్మ షేక్ ఇమామ్జీ, బి.నారా యణస్వామి ఈ బలరామయ్య పాల్గొని ప్రసంగించారు.

ఏపీకి జగన్ ఎందుకు సీఎం కావాలి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం రెడ్డిచర్ల గ్రామంలో ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రెడ్డిచర్ల పంచాయతీలో జరిగిన అభివృద్ధిని పంచాయతీలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను సూచిస్తూ పట్టికను ఆవిష్కరించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి నిర్మల, సర్పంచ్ ఉమాదేవి, వైస్ సర్పంచ్ శేషు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

22 మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని పందిళ్లపల్లి టోల్ ప్లాజా సమీపంలోని ఓ దాబాలో అక్రమంగా నిల్వ వుంచి విక్రయిస్తున్న 29 మద్యం బాటిళ్లను ఎస్సై బి.నరసింహారావు మంగళవారం స్వాదీనం చేసుకున్నారు. దాబాలో మద్యం నిల్వ ఉంచారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి, ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 7 ఫుల్ బాటిళ్ల, 22 క్వార్టర్ బాటిళ్లను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ శిక్షణ పూర్తి

విశాలాంధ్ర-సింగరాయకొండ : పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రకాశం జిల్లా మహిళా కబడ్డీ జట్టు శిక్షణ కార్యక్రమము మంగళవారంతో ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమం ఈనెల 24 నుండి 28 వరకు జరిగింది అని ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్యాంప్రసాద్ కోచ్ వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హజరత్తయ్య తెలిపారు. క్రీడాకారిణులకు గొల్లపోతు గోవర్ధన్ బ్రదర్స్ క్రీడా దుస్తులను,పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు బి హరిబాబు,కె. కృష్ణారెడ్డి రవాణా ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల నగదును, అందజేశారు. శిక్షణ కార్యక్రమంలో భోజన వసతులనుబి ప్రభాకర్ రెడ్డి,బి.అశోక్ కుమార్ రెడ్డి ఏర్పాటు జేశారు. కార్యక్రమానికి సహకరించిన వారిని సన్మానించారు కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శ్రీను,అంకయ్య ఎస్ఎంసి చైర్మన్ ఈతముక్కల మాధవరావు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొని క్రీడాకారిణులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

చలో ఢిల్లీ అంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-కంభం : ఆంధ్ర ప్రదేశ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, దండు. వీరయ్య మాదిగ అధ్యక్షతన ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర మాదిగల ఉనికినీ గుర్తించని బీజేపీ ప్రభుత్వం ను ప్రశ్నించడానికి, డిసెంబర్ 13, 14 న కురుక్షేత్ర మహా సభ జరుగునని తెలిపారు. ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ ఎఫ్ మరియు అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం,కంభం మండలం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాట్ల. దానియేలు మాదిగ పాల్గొని. చాట్ల.దానియేలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మాదిగల ఉనికినీ, అస్తిత్వాన్ని గుర్తించని శక్తులపైనే డిసెంబర్ 13,14 న ప్రపంచం నివ్వెర పోయేలా ఢిల్లీలో మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఎస్సీ వర్గీకరణ పై గతంలో మూడు కమిటీలు వేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోగా మళ్ళీ కొత్త కమిటీని వేస్తాము అని ప్రధాన మంత్రి మోదీ చెప్పడం, హాస్యాస్పదంగా ఉంది. అని ఈ కమిటీల పేర్లు చెప్పి మాదిగల ను మోసం చేస్తూ కాల యాపన చేయడమే, అని దీని ప్రశ్నించడానికి ఢిల్లీలో జరిగే కార్యక్రమమును మండల స్థాయిలో గ్రామ స్థాయిలో నాయకులు ప్రజలని చైతన్యం చేసి జయప్రదం చేయాలన్నారు.

కురిసేడులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు నందు బుధవారం విజయవాడకు చెందిన హెల్ప్ హాస్పటల్ వారి గుండె వ్యాధులకు సంబంధించి అత్యాధునిక ల్యాబ్ పరికరాలతో గుండె వైద్య నిపుణులు పర్యవేక్షణలో ఉచితంగా గుండె వైద్య శిబిరం నిర్వహించబడుతుందని నిర్వహకులు కురిచేడు మండల ప్రజలు శ్రేయస్సు కోరి మాజీ ఎంపీపీ వైఎస్ఆర్ సీపీ మండల సచివాలయం కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి తరువాత యువకులకు సైతం ఈ వ్యాధి బారిన పడే చెందుతున్నారని యువకులు కూడా గుండెకు సంబంధించి స్టంట్ వేయించుకోవడం ఓపెన్ సర్జరీ వంటి ఆపరేషన్లకు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని సుదీర్ఘంగా 25 సంవత్సరాలు రాజకీయంగా సమాజ సేవలో నా బాధ్యత ఉన్నంతవరకు అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు.

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

మండల కన్వీనర్ పాలిరెడ్డి క్రిష్టారెడ్డి

విశాలాంధ్ర-పెద్దారవీడు : ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మద్దలకట్ట సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వ పాలనలో ఇప్పటివరకూ అందించిన డీబీటీ, నాన్ డీబీటీ పథకాల లబ్ధిని తెలియజేస్తూ ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' బుక్ లెట్ ఆవిష్కరించారు. మండల కన్వీనర్ పాలిరెడ్డి క్రిష్టారెడ్డి మాట్లాడుతూ జగనన్న మనకి మళ్ళీ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏ ముఖ్యమంత్రి కూడా ఆ విధంగా ప్రజల్ని ఇంతలా ఓన్ చేసుకున్నది లేదన్నారు. ప్రజలందరి అవసరాలు కూడా తెలుసుకుని వివిధ సంక్షేమ పథకాల రూపంలో వారికి అందిస్తున్నారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా తీరుస్తున్నారన్నారు. అందుకే ఇలాంటి పాలన ప్రజలు మళ్లీ పొందాలంటే కచ్చితంగా ఈ రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని స్పష్టం చేశారు. అందుకే ఈ విషయాన్ని 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందకు కావాలంటే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. వాలంటీర్స్, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు అందరు విజయవంతం చేయాలని కోరారు. మళ్లీ మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెజవాడ పెద్ద గుర వయ్య, జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ఏరువ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచి గుంటు గాలెమ్మ, మండల సోషల్ మీడియా కన్వీనర్ శొంఠి నాగార్జున రెడ్డి, వైసీపీ నాయకులు మూల సత్యం రెడ్డి ,ఏరువ వెంకటేశ్వర్ రెడ్డి, మూల శ్రీనివాసరెడ్డి, మూల వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-పామూరు : సామాజిక అభ్యుదయవాది మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని మంగళవారం స్థానిక వైసీపీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య,గట్లా విజయ్ భాస్కర్‌రెడ్డి, స్వయంకృషి షేక్ సంస్థ అధ్యక్షులు షేక్.నాయబ్ రసూల్, వేముల రాంబాబులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొని యాడారు. జ్యోతిరావు పూలే జన్మదినమైన ఏప్రిల్ 11ను సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, సంగిశెట్టి గోపాల్, పుప్పాల రామ్మూర్తి, సీహెచ్ బాల్ రెడ్డి,మూలే బైపు రెడ్డి, వేముల వెంకట నారాయణ, వేముల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలేసుని సేవలో ఎంపీటీసీ ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : వైసిపి యువ నాయకులు, పట్టణ రెండవ ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్ దంపతులు మంగళ వారం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించు కున్నారు. సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో కలియుగ వైకుంఠం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం పుణ్యప్రదం అన్నారు. ప్రజలపై స్వామివారి కృప, చల్లని చూపు ఉంటుందని మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో సంతోషకర జీవనం గడపాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు, ఆకుపాటి దంపతులు తో పాటు పలువురు మిత్రులు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

వివాహ వేడుకల్లో ఎంపీటీసీ నారాయణస్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నంద్యాల పట్టణంలోని ఆవుకులబాబు వారి దంపతులు అనసూయ కుమార్తె సౌందర్య వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా పాల్గొన్న హనుమంతునిపాడు మండల పరిధిలోని నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి పాల్గొని పెళ్లి కుమార్తెను అక్షింతలతో ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.

పుట్టిన రోజు వేడుకల్లో కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మాజీ జెడ్పిటిసి సభ్యుడు టిడిపి నాయకుడు పెరిక జయదేవ్ సంతోషమ్మల కుమారుడు గొట్ల గట్టు సర్పంచ్ సుకుదేవ్ తమ్ముడు సంతోష్ దొరతి పుత్రిక అశ్విక జయది పుట్టినరోజు వేడుకలు మంగళవారం పొదిలిలోని వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరులు టి జాన్ విక్టర్ జి సురేష్ కుమార్ పి శ్యాంబాబు ముక్కల శామ్యూల్ శేఖర్ శ్రీరామ్ ప్రభాకర్ సంఘ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి అశ్విక జయది నీ ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ పంపిణీ చేశారు మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అశ్విక జయది నీఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కొనకనమిట్ల మండలంటిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు ఏఎంసీ మాజీ చైర్మన్ సప్పిడి రామలింగయ్య భాషా పతి నాయుడు కాశిరెడ్డి తర్లపాడు మాజీ ఎంపీపీ ఏసుదాసు అనిల్ కుమార్ పందు నాయకులు కుటుంబ సభ్యులు బంధువులు పొదిలి బాప్టిస్ట్ సంఘస్తులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు



విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభివృద్ధికి చేస్తున్న సేవలకు మరల, పేద ప్రజల అభివృద్ధి కోసం తిరిగి వైసిపి ప్రభుత్వం రావాలని దోర్నాల మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఎడవల్లి గ్రామంలో గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎందుకు అవసరమో అన్న కార్యక్రమంపై ఆ గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని వైసిపి నాయకులు నిర్వహించారు. ముందు గా మండల గంటా రమణారెడ్డిని, పల్లె సర్పంచ్ భర్త వెంకటేశ్వర్‌రెడ్డిది, ఎంపీటీసీ పొందుగుల నాగమల్లేశ్వరి లను, సింగిల్ విండోఅధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి, ఎడవల్లి మాజీ, సర్పంచ్ భర్త, వైసీపీ నాయకుడు వెన్న పాండు రంగారెడ్డి, ముందుగా నాయకులకు పూలమాలతో శాలువులతో సన్మానం చేశారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయం

- రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంటాం
- రంగన్నపాలెంలో 145 కోట్ల వ్యయంతో విద్యుత్ ఉప కేంద్రం
- వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి
- నిర్మాణ శిలాఫలాకాన్ని ఆవిష్కరించిన మంత్రి ఆదిమూలపు సురేష్, కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం పుల్లలచెరువు మండలంలోని రంగన్న పాలెం వద్ద 145 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 220/132/33 సబ్ స్టేషన్‌కు తాడేపల్లి నుండి సీఎం జగన్ మోహన్ రెడ్డి వర్చువల్‌గా శంఖుస్థాపన చేయగా రంగన్న పాలెంలో కలెక్టర్ దినేష్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ బూచేపల్లి. వెంకాయమ్మ, రాష్ట్ర, జిల్లా ట్రాన్స్‌కో అధికారులతో కలిసి మంత్రి డాక్టర్ సురేష్ పాల్గొన్నారు. శిలా ఫలాకాన్ని ఆవిష్కరించారు. విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న సబ్ స్టేషన్ ద్వారా 40 మెగా వాట్ల విద్యుత్ ను సర్దుబాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే యర్రగొండపాలెంలోని 132/33 ఉపకేంద్రం ద్వారా వై పాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లోని 15 సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, పొలాలకు విద్యుత్ సరఫరా జరుగుతోందని అన్నారు. దీంతో ఓవర్ లోడు సమస్య తరచుగా ఏర్పడుతుందని అన్నారు. ఈ కష్టాలను స్వయంగా చూసిన తాను రైతులు పడుతున్న ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళగా 220/132/33 సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడమే కాకుండా 145 కోట్ల రూపాయలు మంజూరు చేశారని హర్ష ధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ ఉప కేంద్రాన్ని గడువు లోగా పూర్తి చేసి నాణ్యమైన విద్యుత్‌ను ఈ ప్రాంత ప్రజలకు అందిస్తామన్నారు. కేంద్రం ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. నిర్వాసి తులకు పట్టాల పంపిణీ చేసి వన్ టైం సెటిల్మెంటు ఏదైతే ఉందో వారికి 12 లక్షలు 800 కోట్లు నిర్వాసితులకు త్వరలోనే అంద జేస్తామన్నారు పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పుల్లలచెరువు చిన్నక్కసలేరు వరకు టీ 5 కాలువకు శంకుస్థాపన పనులు మొదలు పెడతా మని ఎర్రగొండపాలెం పుల్లలచెరువు డబల్ రోడ్డుకు ప్రతిపాదన పంపామని ఆ పనులు కూడా త్వరలోనే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. దోర్నాల మండలంలో మరొక మార్కెట్ కమిటీ చేస్తామన్నారు. నియోజకవర్గంలో కుంట ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు కోసం 100 ఎకరాల భూమిని సేకరిస్తున్నామని దాదాపు పూర్తి కావస్తుందని తెలియజేశారు. కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జిల్లా, విద్యుత్ శాఖ ఎస్ఈ. సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,ఆటో కార్మికులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ ఇబ్రహీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని గిద్దలూరు రైల్వే స్టేషన్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సమావేశము మంగళవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయములో జరిగింది. ది గిద్దలూరు ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు పందిటి రజనీ కుమార్,అధ్యక్షులు బొప్పూరి బెంజిమెన్, కమిటీ చైర్మన్ బొప్పూరి ప్రసాద్, కార్యదర్శి ఎన్ గోవింద్, ట్రెజరర్ పి రాజారావు తదితరులు ప్రసంగించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లు కు సంక్షేమ బోర్డు చేయాలని,ప్రభుత్వం భారీగా పెనాల్టీలు పెంచుతూ విడుదల చేసినజీవో నెంబర్ 21 మరియు31 రద్దు చేయాలని, వాహనదారుల మీద ఉన్న పాత పోలీస్ ఈ చలానాలు రద్దుచేసి డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలని, భారీగా పెంచిన డీజిల్ పెట్రోలు వంట గ్యాస్ నిత్యవసర వస్తువులు కాయగూరలు విద్యుత్ చార్జీలు 30 శాతానికి తగ్గించి డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలి, ప్రమాదాల నివారణ పేరుతో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 894 గజిటెడ్ నోటిఫికేషన్ రద్దు చేయాలని, పెంచిన థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్ గ్రీన్ టాక్స్ టాటా మ్యాజిక్ ప్యాసింజర్ వ్యానులకు లేబర్ టాక్స్ వెంటనే రద్దు చేయాలన్నారు. ఇంజన్‌ఆయిల్ డీజిల్ పెట్రోల్ ధరను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, రాష్ట్రంలో అన్ని పట్టణాలు,గ్రామీణ ప్రాంతా ల్లో ఆటో అండ్ మోటార్ వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని, డ్రైవర్లకు సామాజిక భద్రత కల్పించి ఉచిత ఇన్సూ రెన్స్ పాలసీను అమలు చేయాలని,ప్రభుత్వం ఇస్తున్న వాహన మిత్ర డ్రైవర్ లందరికీ వర్తింపు చేయాలన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో మంగళవారం మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు ఘనంగా తెలుగుదేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం గురునాథం ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే సమా జంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంస్కరణ కర్త మానవతావాది అని ఆయన సేవలను కొనియాడారు. అలాంటి మంచి మనిషి వర్ధంతి వేడుకలు మనం నిర్వహించడం ఎంతో ఆనందించ వలసిన విషయమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొగల్ మస్తాన్వలి గణపతి శేషయ్య పడమర నాయుడుపాలెం మాజీ సర్పంచ్ గడ్డం బాలయ్య బాదం సుబ్బారెడ్డి కొలిశెట్టి కాశీ విశ్వనాథ్ మర్రి సుబ్బారావు పావులూరి కోటిలింగయ్య దాదాసాహెబ్ బొనిగల అంకయ్య ఇటుకల బట్టి వేమయ్య నబి మస్తాన్ పాల్గొన్నారు.

మహనీయుడు పూలే

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మహాత్మా జ్యోతిభాపూలే 133వ వర్ధంతి వేడుకలు పుల్లలచెరువు మండల పరిషత్ సమావేశపు హాలులో మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఎంపిపి కందుల వెంకటయ్య,ఎంపిడివో మరియ దాసులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమా జంలో అసమానతలపై, అంటరానితనంపై, అస్పృశ్యత, కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళా సాధికారత కోసం పని చేశారని కొనియాడారు వేడుకల్లో వైసీపీ మండల కన్వీనర్ బివి సుబ్బారెడ్డి,హౌసింగ్ ఎ.ఇ.జాన్ సుందర్, వెలుగు ఎపిఎం వెంకటయ్య, ఉపాధి ఈసీ రమేష్, ఎంపిపి కార్యాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయం కోసం తెలంగాణలో శ్రీపతి కుటుంబం ప్రచారం

విశాలాంధ్ర-ఒంగోలు : తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం చేకూరుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. తాను గత 12 రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశానని జూబ్లీహిల్స్ అభ్యర్థి మాజీ క్రికెట్ కెప్టెన్ మొహమ్మద్ అజారుద్దీన్ కోసం, గద్దర్ కూతురు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి వెన్నెల గద్దర్ జగిత్యాల జిల్లా అభ్యర్థులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ,పి జనార్ధన్ రెడ్డి కుమార్తె విజయ రెడ్డికి ముమ్మర ప్రచారం చేసామని. ప్రజల నాడి పూర్తిగా కాంగ్రెస్ వైపు ఉందని అర్థం అయిందని ప్రకాశం జిల్లాలో ఉండే ప్రతి ఒక్కరి కుటుంబానికి తెలంగాణలో చాలామంది బంధువులు ఉన్నారని వారందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు. పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం తెలంగాణ సీఎల్పీ నేత మధిర అసెంబ్లీ అభ్యర్థి,ఖమ్మం అభ్యర్థి భట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు విజయానికి మూడు రోజుల గా మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించామని అన్నారు. బాపట్ల నుంచి నాయకులు బాపట్ల జిల్లా అధ్యక్షులు గంట అంజిబాబు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తాడికొండ అసెంబ్లీ ఇన్చార్జి చిలక విజయ్,పిసిసి అధికార ప్రతినిధి తాడికొండ వెంకటేశ్వరరావు,పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట శివ నాగేశ్వరరావు,డాక్టర్ శ్రీపతి సురేష్ తదితరులు పాల్గొని కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొనకన్నట్లు శ్రీపతి సతీష్ తెలియజేశారు.

సమాజంలో మార్పు కోసం కృషిచేసిన మహనీయుడు పూలే

విశాలాంధ్ర-ఒంగోలు : మహాత్మా జ్యోతీ రావు పూలే 133వ వర్ధంతి పురస్కరించుకొని బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఆధ్వర్యములో స్థానిక క్రొత్త కూరగాయల మార్కెట్ దగ్గర వున్న జ్యోతీ రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యోగయ్య యాదవ్ మాట్లాడుతూ సమాజ ములో కుల వివక్ష,అంటరాని తనాన్ని రూపు మాపాలని అహర్నిశలు పోరాడిన సాంఘీక సంస్కర్త అని. పేద. బడుగు. బలహీన వర్గాల. రైతుల హక్కులకోసం నిరంతర పోరాడుతూ ఈవివక్ష పోవాలంటే విద్యే ముఖ్యమని భావించి తన భార్య సావిత్రీ భాయ్ పూలే ద్వారా మహిళలకు. అంటరాని వారికొరకై పాఠశాలలు స్థాపించి విద్యను నేర్పించటం జరిగిందన్నారు. తదుపరి బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లడుతూ ఒక పేద మాలి కుటుంబ ములో జన్మించి పేదల కొరకు అహర్నిశలు పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతీ రావు పూలే అని, సమాజ ములో మార్పు పూలే ద్వారానే సాధ్యమైంది అని కొనియాడుతూ అయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సేగ్గం శ్రీనివాసరావు, తానికొండ సురేష్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు యువ మోర్చ జిల్లా అధ్యక్షులు దామోదర్,గుర్రం సత్యనారాయణ, గుర్రం రంగనాథ, దనిసెట్టి రాము, కాటా రాధాకృష్ణ మూర్తి, నాన్నేపోగు సుబ్బారావు,మనోజ్, పేట్లూరి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : మహాత్మా జ్యోతి రావు పూలే బాటలో ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నడుస్తున్నారని,పూలే ఆశించిన సామాజిక సాధికారత జగనన్న సాధించారని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య గౌడ్,నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్.డి.రామకృష్ణ అన్నారు.ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని గణేష్ నగర్ లోని పూలే పార్కులో మహనీయుని విగ్రహానికి పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,బీసీ సంఘాల నేతలు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసి ప్రజల హక్కుల కోసం పోరాడిన సామాజిక దార్శినికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు.అదే బాటలో నడుస్తున్న జగనన్న బడుగు,బలహీన వర్గాల వారందరికి అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల గుండె చప్పుడు సీఎం జగన్ అన్నారు.పూలే బడుగు,బలహీన వర్గాల ఆత్మగౌరవం,అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని,ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పేద విద్యార్థులు, ఆడపిల్లల చదువు కోసం జ్యోతిరావు పూలే,ఆయన సతీమణి సావిత్రీబాయి ఎంతో కృషి చేశారని అన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా పూలే జీవితాంతం పోరాడారని తెలిపారు. సమాజంలో మార్పు కోసం పూలే చేసిన త్యాగాలను మననం చేసుకుంటూ వారి బాటలో నడవాలని అన్నారు.పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూనాలో ప్రారంభించారన్నారు.ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. అనంతరం పలువురు వైసీపీ నాయకులు జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కౌన్సిలర్ గడ్డం భాస్కర్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి,వైసిపి నాయకులు ముద్దరల శ్రీనివాసులు,కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్, గుళ్ళ రామకృష్ణారెడ్డి,బాల చెన్నయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఇబ్రహీం,తొండమల్లు బ్రహ్మయ్య, రామకృష్ణ, మహబూబ్ వలీ, కోట రఘు, సత్యనారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నాగులప్పలపాడు : సమాజంలో కుల వివక్షత అంతరాన్ని తనంపై పోరాటం చేసిన మహానుభావుడు మహత్మ జ్యోతిరావు పూలే అని వైసిపి గ్రామ అధ్యక్షులు మాదాసు రాంబాబు బీసీ నాయకులు పేరాల చెన్నకేశవులు అన్నారు .మండలంలోని ఉప్పుగుండూరు గ్రామపంచాయతీ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే 133 వర్ధంతి

కార్యక్రమం మంగళవారం నిర్వహించారు ముందుగా చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసి గ ఘన నివాళు లర్పించారు. ఎంపీటీసీ మున్నంగి వెంకటరావు, గోసుగుంట బ్రహ్మం, కొంజేటి సురేష్, పంచాయతీ సెక్రెటరీ హరిబాబు, పెంట్యాల శ్రీనివాసరావు, నరాల కృష్ణ, కొలకలూరి విజయకుమార్, వజ్రం బాబు, కత్తి రాం జోగి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనిగిరి : సామాజిక అసమాన తల మీద అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప మానవతావాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని శ్రీనివాస రెడ్డి, షేక్ ఫిరోజ్, అచ్చాల రవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుల్ల బాల బాబు, తమ్మినేని వెంకటరెడ్డి, కోట సురేష్ బాబు, గుడిపాటి ఖాదర్, షేక్ రెహమాన్, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, వివి మనోహర్రావు, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, షేక్ జిలాని (పులి), గండికోట రమేష్, పచ్చ శేఖర్, యువరాజ్, వాజిదా, అరుణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రపంచం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని మండల పరిషత్ అధికారి శ్రీనివాసులురెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పలువురు వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేశారని, నేటితరం యువత ఆదర్శంగా తీసు కోవాలని కోరారు. విద్యాభివృద్ధికి జ్యోతిరావుపూలే, సావిత్రి బాయిపూలే అప్పటి రోజుల్లోనే కంకణం కట్టుకొని విద్య గొప్పతనాన్ని స్త్రీలకు తెలియజేసి విద్యాలయాలు, గ్రంధా లయాలు, కళాశాలలు స్థాపించి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

మొబైల్ ఫోన్ పోగానే వెంటనే ఫిర్యాదు చేయాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న మరుక్షణమే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్సై మహేష్ తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్‌కి వెళ్లి దానికి సంబంధించిన ఫారం ఫిలప్ చేసి రిసెప్షన్ కౌంటర్లో ఇవ్వాలి. ప్రతిగా ఆ ఫిర్యాదుదారునికి ఫిర్యాదు స్వీకరించుట్లుగా రసీదు ఇవ్వబడుతుంది. ఫిర్యాదు తీసుకున్న తక్షణమే వివరాలు పరిశీలించి నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అప్లికేషన్స్ ద్వారా ఎప్పటి కప్పుడు మొబైల్ ఫోనును ట్రేస్ చేయడం జరుగుతుందన్నారు.

జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

ఎంపీపీ కడప లక్ష్మి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి పనులు జరగాలంటే అది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని ఎంపీపీ కడప లక్ష్మీ అన్నారు. మండలంలోని కొమ్మునూరు సచివాలయం పరిధిలో మంగళవారం శాసనసభ్యులు అన్నా రాంబాబు ఆదేశాల మేరకు నవ్య ఆంధ్ర ప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ నవ్య ఆంధ్రప్రదేశ్‌కు జగన్మోహన్ రెడ్డి ఆవశ్యకత వివరిస్తూ ఈ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న, మధ్య, దిగువ తరగతి కుటుంబాలకు చెందిన బాల,బాలికలు ఉన్నత చదువులు చదవాన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎం.పి.పి కడప వంశీధర్ రెడ్డి,మండల వైసీపీ కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి,మండల జె.సి.ఎస్ కన్వీనర్ బి.ఓబుల రావు,ఎంపీటీసీ నాగేశ్వరరావు, మాజీ సర్పంచి అంకిరెడ్డి, బాల వెంకటరెడ్డి, పి.రసూల్,రమణ, వెంకటేశ్వర్లు, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం బల్లిపల్లి గ్రామంలో మంగళవారం మన ఊరు మన ఊరు కార్యక్రమం జరిగింది. మాజీ సర్పంచ్ కాసు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 63 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఉగ్ర టిడిపి కండువాలు కప్పి వారిని పార్టీలో చేర్చుకున్నారు. విశ్వనాథపురం ఎస్టి కాలనీ వాసులు 30 కుటుంబాలు, పుల్లాయపల్లి ఎస్టి కాలనీలో 13 కుటుం బాలు, తమటంవారిపల్లిలో 2 కుటుంబాలు, బల్లిపల్లి ఎస్సీలు 18 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పరిసపోగు ఆనందరావు, కుమ్మరికుంట ఏసేబు, పరిసపోగు అంకయ్య, యాకోబు, వెంగయ్య, పబ్బిరాజు కొండయ్య, పెద్దన్న, బాలయ్య, కొమ్మి కొండయ్య, ఇండ్ల వెంకమౌళి, రాపూరి నరసయ్య, కొమ్మి సుబ్బయ్య, నరసయ్య, తదితరులు చేరారు. ఉగ్రతో పాటు బల్లిపల్లి తెదేపా నాయకులు పాలకొల్లు లక్ష్మీరెడ్డి, జగన్, కొండు కొండయ్య, కోతంశెట్టి చిన్నబ్బాయ్, రమేష్, సుందరయ్యలు, టీడీపీ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పాతపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి మేలు జరిగిందని జగనన్న చేసిన మంత్రిని అందరికీ తెలిపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు ఇంటింటా తిరిగి ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. వైకాపా జెండాను ఎగరవేశారు. ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు వైకాపా మండల కన్వీనర్ ఎం శంకర్ రెడ్డి మండల సచివాలయం కన్వీనర్ సురవరపు పెద్ద వెంకటరెడ్డి సర్పంచులు జయమ్మ రమణమ్మ ఎంపీటీసీ సభ్యులు కరేటి నాగలక్ష్మి పంచాయతీ కార్యదర్శి నోడల్ అధికారి పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు మరియు ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.

న్యాయవాది సాధు కొండలరావుకు మాతృవియోగం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి న్యాయవాది సాదు కొండలరావు మాతృమూర్తి మంగళవారం కన్ను మూశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యను బరి రవీంద్రబాబు, నోటరీ అడ్వకేట్ డి అబ్దుల్ ఫయాజ్, బాబ్జి, బత్తుల మోహన్‌రావు,మాజీ ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శీను, మదర్ సేవాసమితి అధ్యక్షులు ఎస్. ఎన్.రసూల్ పాల్గొని నివాళులర్పించారు.